# <u>పత్రికా ప్రకటన</u>

తేది.27.12.2017.

# క్రికెట్ బెట్టింగ్‌పై విజయవాడ పోలీసుల దాడులు

***5 బుకీలు, 3 సబ్‌బుకీలు అరెస్ట్ - 4 కమ్యూనికేటర్ బాక్స్‌లు, 5 ల్యాప్‌ట్యాప్‌లు, 36 సెల్‌ఫోన్‌లు, నగదు స్వాధీనం***

క్రికెట్ బెట్టింగ్ వలన ఎందరో తమ విలువైన డబ్బు, జీవితాలని నాశనం చేస్కుంటున్నారు. ఈ నేపధ్యంలో విజయవాడ పోలీస్ శాఖకు అందిన సమాచారం మేరకు, క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిని పట్టుకొవడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ చర్యలలో భాగంగా ది.12.12.2017న అజిత్ సింగ్‌నగర్ మరియు నున్న పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిని అరెస్ట్ చేయడం జరిగింది. మరలా ఈ రోజు అనగా ది.27.12.2017న మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీలు మరియు సబ్‌బుకీలను అరెస్ట్ చేయడం జరిగింది

ఈ నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారి గురించి వచ్చిన సమాచారం మేరకు అజిత్‌సింగ్ నగర్, కృష్ణలంక మరియు సత్యనారాయణపురం పోలీసులు సంయుక్తంగా ది.27.12.2017న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో విజయవాడ అయోధ్యనగర్‌లో గల లోటస్ ల్యాండ్‌మార్క్ మరియు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి పకీర్‌గూడెం ప్రాంతాల్లో దాడులు నిర్వహించి రహస్యంగా క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న 5 మంది మెయిన్ బుకీలు మరియు 3 సబ్ బుకీలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కమ్యూనికేటర్ బాక్సులు-4, ల్యాప్‌ట్యాప్‌లు-5, సెల్‌ఫోన్‌లు-36 మరియు రూ.36,000/-ల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులు ఆస్ట్రేలియా బిగ్‌బాస్ లీగ్ ఫైనల్ మ్యాచ్ అయిన బ్రిస్‌బెన్ హీట్ మరియు సిడ్నీ తండర్స్ పై క్రికెట్ మ్యాచ్‌పై బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ ఆడటమే కాక ఇతర చెడు అలవాట్ల అనగా గంజాయి, త్రాగుడులకు కూడా బానిసలుగా మారుతున్నారు.

పట్టుబడిన వారిలో అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి లోటస్ ల్యాండ్‌మార్క్‌లో గల ఒక ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న సత్యనారాయణపురానికి చెందిన దాట్ల శ్రీనివాసరాజు అలియాస్ చక్రవర్తి (46), హైదరాబాద్‌కు చెందిన విశ్రోతు చినబాబు అలియాస్ చిన్న (39), హైదరాబాద్‌కు చెందిన వడ్లమాను ధర్మేంద్ర అలియాస్ బన్ని (46), గుడివాడకు చెందిన గుత్తా శ్రీనివాసరావు అలియాస్ బొమ్మలూరు శ్రీనివాసరావు (50) ప్రధాన బుకీలు అలాగే సబ్‌బుకీలైన మంగళగిరికి చెందిన వెంగళ శివరామకృష్ణ (38), మంచిలీపట్నంకు చెందిన వలిశెట్టి గణేష్ అలియాస్ లాల్ (43)ల అరెస్ట్ చేయడమైనది.

అదేవిధంగా కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి పకీర్‌గూడెంలో ఒక ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ప్రధానబుకీ అయిన నెక్కలపు శివరామకృష్ణ (26) మరియు సబ్‌బుకీ అయిన గుంటూరుకు చెందిన మందాటి శ్రీనివాసరావు (40)లను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

వీరే కాక గుంటూరు, భీమవరం, తణుకు, రావులపాలెం, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, బెంగుళూరు, తదితర ప్రాంతాలకు చెందిన మరి కొంతమంది పరారీలో ఉన్న సబ్‌బుకీలను కూడా పట్టుకొనేందుకు చర్యలు చేపడుతున్నాము.

పట్టుబడిన నిందితులలో బుకీలుగా ఉన్న వారు కమ్యునికేటర్ బాక్సులలో 20 నుండి 25 సెల్‌ఫోన్‌ల ద్వారా సబ్‌బుకీలకు లైవ్ లైన్‌లను కలిపి వారి ద్వారా బెట్టింగ్ అమౌంట్‌లను నోట్ చేసుకుంటూ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు సెల్‌ఫోన్‌లు ఉపయోగించి బెట్టింగ్‌లు నిర్వహిస్తుంటారు. సబ్‌బుకీలు వాళ్ళ పరిధిలో పంటర్స్ ద్వారా పందేలు నోట్ చేసుకుంటారు. బుకీలు వేరువేరు రాష్ట్రాలవారితో సంభందాలు కలిగుండి ఎప్పటికపుడు మ్యాచ్ బెటింగ్ రేట్లను గెలుపు ఓటముల టీముల వివరాలను కనుక్కుంటూ సబ్ బుకీల ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ దీనికి సంబందించి డబ్బులు వసూళ్ళకు కలెక్షన్ బాయ్‌లను వాడుతారు. పై నిందితుల్లో దాట్ల శ్రీనివాసరాజుపై అలియాస్ చక్రవర్తి, విజ్రోతు చినబాబు అలియాస్ చిన్న మరియు గుత్త శ్రీనివాసరావు అలియాస్ బొమ్మలూరు శ్రీనివాసరావులపై పోలీస్‌స్టేషన్‌లలో క్రికెట్ బెట్టింగ్ కేసులు నమోదై ఉన్నాయి.

ఇటీవల కాలంలో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి శ్రీనగర్ కాలనీ చెందిన గుర్రం తేజు (20)అను ఇంజనీరింగ్ చదివే కుర్రవాడు క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో త్రాసుల విజయకుమార్, మేయర్ ప్రసన్న కుమార్ మరియు చిట్టినగర్‌కు చెందిన మరో వ్యక్తితో పరిచయం ఏర్పడి వారితో కలసి క్రికెట్ బెట్టింగ్ ఆడేవాడు. ఈ నేపథ్యంలో తేజు వారికి డబ్బులు బాకీ పడగా వారు డబ్బులు ఇవ్వవలిసినదిగా పలుమార్లు తేజుపై వత్తిడి తీసుకునిరాగా తేజు బలవన్ మరణానికి పాల్పడినాడు. ఈకేసు దర్యాప్తులో త్రాసుల విజయకుమార్, మేయర్ ప్రసన్న కుమార్‌లను సత్యనారాయణపురం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది.

రాజధాని అమరావతి ప్రాంతముతో ప్రశాంతతకు భంగం కలిగేవిధంగా ఎటు వంటి అసాంఘిక కార్య క్రమాలకు అవకాశం ఇవ్వ కుండా విజయవాడను నేరరహిత నగరంగా తీర్చి దిద్దేందుకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ వారి సారధ్యంలో పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకోవడం జరుగుతున్నాది. ఈ నేపథ్యంలో ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో క్రికెట్ బెట్టింగ్‌లపై వస్తున్న వార్తలను దృష్టిలో ఉంచుకుని నగరంలో నిఘా పెంచడం జరిగింది. ఎవరైనా వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్‌లకు నిర్వహించినా మరియు ఆడినా అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీ షీట్‌లు తెరవడంతోపాటుగా పి.డి యాక్ట్ ప్రయోగించటము నగర భహిష్కరణచేయడం కూడా జరుగుతుంది.

క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపైనా, పాల్గొంటున్న వారిపైనా ఇదే విధమైన దాడులు కొనసాగుతాయి. క్రికెట్ బెట్టింగ్ మాత్రమే కాదు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినప్పటికి పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసి కొంటారు.

--xx--